epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 98 | 25-06-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00






## తెలంగాణలో విస్తరించిన నైరుతి

నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు తెలంగాణ అంతటా విస్తరించడంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. ఈ వారం రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. నారు వేసుకోవడం ఆలస్యం అవుతోందని అన్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఉష్ణ పరిస్థితుల వల్ల ఈ ఏడాది కాస్త మందకొడిగా సాగిన పవనాలు.. జూన్ 8న రాష్ట్రాన్ని తాకినప్పటికీ, తెలంగాణను పూర్తిగా కమ్మేయడానికి దాదాపు 15 రోజుల సమయం తీసుకున్నాయి.

2



## స్వల్పంగా దిగిన బంగారం ధరలు

హైదరాబాద్,

బంగారం కొనాలనుకునే వారికి శుభవార్త. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు మెల్లగా దిగి వస్తున్నాయి. అమెరికా డాలర్ బలపడడం, అక్కడి బాండ్ రాబడులు పెరగడం వంటి కారణాలతో పసిడికి డిమాండ్ తగ్గుతోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,44,33 0 గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,32,300గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదలను నమోదు చేశాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,40,000గా ఉంది.

## సర్ ప్రక్రియలో పేరు తొలగింపు

### రేషన్ నిరాకరణపై సుప్రీం ఆశ్చర్యం

న్యూఢిల్లీ

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నుంచి తొలగించబడిన వారికి రేషన్ నిరాకరిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా అంటూ సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర పరిధిలోని ప్రత్యేక కారణాలతో కూడిన అంశం కాబట్టి.. ఆర్టికల్ 32 కింద నేరుగా సుప్రీంకోర్టుకు రాకుండా ముందుగా కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్. ప్రసన్న తన పిటిషన్‌ను ఉపసంహరించుకుని హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతి కోరారు.

# సర్ ప్రక్రియపై అప్రమత్తం కండి

- నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించం
- పార్టీకోసం పనిచేయని వారిని వదులుకుంటాం
- బాధ్యత లేని నాయకులను తప్పించడానికి వెనకాడం
- సర్‌తో బిజెపి రాజకీయ కుట్రలకు తెరతీస్తోంది
- జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్ ఘాటు హెచ్చరిక



2 లో..



ఎస్ఐర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకులను క్షమించే ప్రసక్తి లేదని, పనిచేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పని చేయని వారికి 10 రోజుల సమయం ఇచ్చి చూస్తాం.. లేకుంటే వారి స్థానంలో మరొకరిని నియమిస్తామని స్పష్టం చేశారు.

ఎస్ఐఆర్‌పై సర్పంచ్‌లతో గ్రామాల్లో ప్రచారం చేయించాలని సూచించారు. తెలంగాణలో గురువారం నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ ప్రారంభం కానుండడంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ పక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఎమ్మెల్యేలు, స్థాయి మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు.

# తుంగభద్ర జలాల్లో తెలంగాణకు అన్యాయం

2

- కర్నాటక అక్రమ ప్రాజెక్టులతో పాలమూరు ఎడారి
- ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలు కాపాడాలి
- నీటి వాటాల కోసమే తెలంగాణ పోరాడి గెలిచింది
- కర్నాటక దురాగతాలను అడ్డుకోకుంటే మళ్లీ పోరాటం తప్పదు
- సీఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ






2 లో..

# డ్రగ్స్ నిషేధానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

డ్రగ్స్ నిషేధానికి ప్రతి జూన్ 23వ తేదీన ఒలింపిక్ డేను నిర్వహిస్తున్నామని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. నశా ముక్త భారత్ కింద మళ్లీ ఈ ర్యాలీ చేపడుతున్నామని పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో డిగ్రీ కళాశాల మైదానంలో ఒలింపిక్ రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు.



# ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

2

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు. బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు.

# తుంగభద్ర జలాల్లో తెలంగాణకు అన్యాయం

కర్నాటక అక్రమ ప్రాజెక్టులతో పాలమూరు ఎడారి

ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలు కాపాడాలి

నీటి వాటాల కోసమే తెలంగాణ పోరాడి గెలిచింది

కర్నాటక దురాగతాలను అడ్డుకోకుంటే మళ్లీ పోరాటం తప్పదు

సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు. 'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకోవడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయి. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించి కరవును పారద్రోలి, పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేసిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రయోజనా లను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందిస్తున్న మీరు, ఇప్పుడు తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహ బుద్ధితో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే మీరు, అదే ప్రాంతంలోని రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తుంగభద్రపై కర్ణాటక నిర్మిస్తున్న కురిడి , చిక్కాలపర్వి, చిక్కాలమంచి బ్రిడ్జ్-కమ్-బరాజ్‌లకు మీ ప్రభుత్వం సమ్మతి తెలిపిందా? 2025 జులై 18న కొడంగల్ లిఫ్ట్‌కు కర్ణాటక ఎన్‌వోసీ ఇవ్వడం వెనుక జరిగిన మతలబు ఏమిటి? ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి మీరు అనుమతించినట్లేనా? తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారని నిలదీసారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న విషయం మీకు తెలియదా? రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? ఇప్పటికే ఈ ప్రాజెక్టు ఇన్టేక్ నిర్మాణాలు 60 శాతం వరకు పూర్తి అయితే మీరు, మీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదా? ఈ అక్రమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కనీసం ఒక్క లేఖ కూడా ఎందుకు రాయలేదని నిలదీసారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే మీరు, మీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదన్నారు. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. ఇప్పుడు కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోకపోతే ఆర్డీఎస్‌తో పాటు తుమ్మిళ్ల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. చివరి దశలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే గ్రావిటీ ద్వారా నారాయణ పేట, కొడంగల్ కు నీళ్ళు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా దాన్ని పక్కనబెట్టారు. కమీషన్ల కొడంగల్ లిఫ్ట్ పేరిట భీమా ప్రాజెక్టు ఆయకట్టు రైతుల శాశ్వత ప్రయోజనాలను దెబ్బతీసారు. 16.94 టీఎంసీల కేటాయింపులో సుమారు 7 టీఎంసీలను కొడంగల్ లిఫ్టుకు మళ్లించి రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించే భీమా ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా బ్రిడ్జి కం బ్యారేజీలను, ఎత్తిపోతల పథకాలను నిర్మించడానికి పూనుకుంటున్నది. ఇంత ద్రోహం జరుగుతుంటే మీరు, మీ ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం తెలంగాణా ప్రయోజనాలకు ద్రోహం తలపెట్టడం కాదా అని లేఖలో పేర్కొన్నారు. తమ జల హక్కులను కాపాడుకోవడానికి మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి తీసుకురావద్దని హెచ్చరిస్తున్నాం.స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే ప్రతి నిర్ణయాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పాలమూరు రైతాంగం భవిష్యత్తు కోసం, తెలంగాణ జల హక్కులను కాపాడటం కోసం బీఆర్ఎస్ నిర్విరామ పోరాటం చేస్తుంది. ఎంత దూరం దాకా అయినా వెళ్లి కొట్లాడుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

# సర్ ప్రక్రియపై అప్రమత్తం కండి

నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించం

పార్టీకోసం పనిచేయని వారిని వదులుకుంటాం

బాధ్యత లేని నాయకులను తప్పించడానికి వెనకాడం

సర్‌తో బిజెపి రాజకీయ కుట్రలకు తెరతీస్తోంది

జూమ్ మీటింగ్‌లో సిఎం రేవంత్ ఘాటు హెచ్చరిక



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఎస్ఐర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకులను క్షమించే ప్రసక్తి లేదని, పనిచేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పని చేయని వారికి 10 రోజుల సమయం ఇచ్చి చూస్తాం.. లేకుంటే వారి స్థానంలో మరొకరిని నియమిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌పై సర్పంచ్‌లతో గ్రామాల్లో ప్రచారం చేయించాలని సూచించారు. తెలంగాణలో గురువారం నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ ప్రారంభం కానుండడంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ పక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, బూత్ స్థాయి నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. ఓటర్ల హక్కులను కాపాడటంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, దేశవ్యాప్తంగా భాజపా రాజకీయ వ్యూహాలను గమనించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే సర్ విషయంలో సీరియస్‌గా లేకపోవడం పట్ల పలువురు ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని ఆగ్రహం చెందారు సర్ పేరిట బీజేపీ కుట్ర చేస్తోందని.. అప్రమత్తంగా లేకపోతే ఇబ్బందులు తప్పవన్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోనే ఉంటూ మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. తనకి ఒక నియోజకవర్గం కేటాయిస్తే వెళ్లి పనిచేస్తానని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎమ్మెల్యేలు తీరు మారితే ఒకే అని.. వారం రోజుల్లో తీరు మారకపోతే ఎమ్మెల్యేల స్థానంలో యాక్టివ్‌గా ఉన్న మరోవ్యక్తిని ఇన్‌ఛార్జిగా నియమిస్తామని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేయని వాళ్లు పార్టీకి అవసరం లేదని తేల్చిచెప్పారు. సర్ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. పార్టీలో ఏ పదవిలో ఉన్నా సర్ విషయంలో గ్రౌండ్ లెవల్‌కు వెళ్లి పనిచేయాల్సిందే అని అన్నారు. 'ఎవరెవరు పని చేయడం లేదో నా దగ్గర రిపోర్ట్ ఉంది. పద్ధతి మార్చుకోకపోతే వచ్చే మీటింగ్‌లో పేర్లు చెప్పాల్సి వస్తుంది. పేర్లు చెప్పించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలని.. పనిచేయకపోతే ఇన్‌ఛార్జి మంత్రులను కూడా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల నిర్వహణ విషయంలో జరిగిన పరిణామాలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తమకు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాద ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్రలు జరిగే ప్రమాదం ఉందని, ప్రతి అర్హత కలిగిన ఓటు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత కీలకంగా పని చేయాలని సూచించారు. సర్ పక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న ఎమ్మెల్యేలపై ఫైర్ అయ్యారు. ఈ విషయంలో చాలా మంది ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికైనా తీరు మారాలని సూచించారు. ప్రతి ఓటునూ కాపాడుకోవాలని ఆదేశించారు. లౌకికవాదుల ఓట్ల తొలగింపు కుట్ర జరుగుతోందన్నారు. గద్వాల, మల్కాజిగిరి, భువనగిరి, నిజామాబాద్‌లో వీక్‌గా ఉన్నామని చెప్పారు. మెజారిటీ ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాలకు దూరంగా ఉండడం సబబు కాదని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఓటు హక్కు రాజకీయాల కోసం మాత్రమే కాదని మీనాక్షి నటరాజన్ అన్నారు. జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. మనిషికి ఆక్సిజన్ ఎంత అవసరమో ఓటు హక్కు అంతే అవసరమన్నారు. ఓటు అనేది ప్రతి మనిషికి సోషల్ స్టేటస్ అని చెప్పుకొచ్చారు. ఎంతో కష్టపడితే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఓటు హక్కు వచ్చిందని తెలిపారు. ఓటు హక్కును కాపాడవలసిన బాధ్యత అందరిది అని మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. జూమ్ మీటింగ్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్లమెంట్, అసెంబ్లీ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిషేధానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

ఒలంపిక్ రన్ ప్రారంభించిన మెదక్ ఎంపి రఘునందన్ రావు



సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి

డ్రగ్స్ నిషేధానికి ప్రతి జూన్ 23వ తేదీన ఒలింపిక్ డేను నిర్వహిస్తున్నామని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. నశా ముక్త భారత్ కింద మళ్లీ ఈ ర్యాలీ చేపడుతున్నామని పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో డిగ్రీ కళాశాల మైదానంలో ఒలింపిక్ రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ రన్‌లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ ఒలింపిక్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలను ఎండలో ఉంచడానికి తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. డీ విటమిన్ కోసం ఒక ట్యాబ్‌లెట్ వేస్తున్నారు కానీ ఎండలో మాత్రం ఉంచట్లేదని తెలిపారు. యోగాతో ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. యోగా చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులకు యోగా నేర్పించాలని సూచించారు. ఒలింపిక్స్ క్రీడలను తాము చిన్నపుడు చూసేదని.. ఇండియాకి ఎన్ని కప్పులు వచ్చాయో అని తెలుసుకునే వాళ్లమని అన్నారు. ఎప్పుడు కూడా చైనా ఒలింపిక్స్‌లో మొదటగా వచ్చేదని.. మనం మాత్రం కింది స్థానంలో ఉండే వాళ్లమని వెల్లడించారు. నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు క్రీడలు అలవాటు చేయాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా మన దేశానికి కావాల్సింది భగవద్గీత పుస్తకాలు కాదని.. క్రీడా మైదానాలు కావాలని అన్నారు. మన దేశంలో ఉన్నా క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటకు ఇంత పెద్ద గ్రౌండ్ ఉండటం చాలా అదృష్టమని.. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.



# తెలంగాణలో విస్తరించిన నైరుతి

వారంపాటు జోరు వర్షాలు పడే అవకాశం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

: నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు తెలంగాణ అంతటా విస్తరించడంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. ఈ వారం రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. నారు వేసుకోవడం ఆలస్యం అవుతోందని అన్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఉష్ణ పరిస్థితుల వల్ల ఈ ఏడాది కాస్త మందకొడిగా సాగిన పవనాలు.. జూన్ 8న రాష్ట్రాన్ని తాకినప్పటికీ, తెలంగాణను పూర్తిగా కమ్మేయడానికి దాదాపు 15 రోజుల సమయం తీసుకున్నాయి. ఈ ప్రభావంతో సోమవారం నుంచి మంగళవారం వరకు పలు జిల్లాల్లో రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం కూనారంలో ఏకంగా 17.1 సెం.మీల వాన పడింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఇదే అత్యధికం కావడం విశేషం. హైదరాబాద్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురవగా.. రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాల్లో వానలు దంచికొట్టాయి. వీటితో పాటు సంగారెడ్డి, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, జగిత్యాల, ములుగు, ఆదిలాబాద్ జిల్లాల్లో మంగళవారం పగటిపూట కూడా వర్షాలు ఊపందుకున్నాయి. రాబోయే బుధ, గురు, శుక్రవారాల్లో మరిన్ని భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 24న జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు జోరుగా సాగనున్నాయి. ఆ మరుసటి రోజు (25వ తేదీన) ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుంది. 26వ తేదీన ఈ ప్రాంతాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు వానలు పడతాయని అధికారులు స్పష్టం చేశారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన

అక్షర కలం : చిట్యాల



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లకు బుధవారం స్థానిక బి.ఆర్. ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చిట్యాల తహసిల్దార్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ? ఈ సందర్భంగ తహసిల్దార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై బూత్ లెవెల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా వ్యవహరించాలని, అధికారులకు సహకరించాలని కోరారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ.ఆర్.ఓ తహసీల్దార్ విజయ్ కుమార్, ఈ శిక్షణా కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ సి.పి.ఎం,పాల్గొన్నారు బి.జె.పి తదితర ప్రధాన రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, ఆయా పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే

ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతున్నాం

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం

మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, తుమ్మల

ఖమ్మం,

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు. బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాథపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# ధర్మపురి విద్యా అభివృద్ధికి హెచ్ఏఎల్ చేయూత

## సిఎస్ఆర్ నిధులతో రూ.10 కోట్ల డిగ్రీ కళాశాల నిర్మాణం

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృషికి ఫలితం

జగిత్యాల జూన్ 24 (అక్షర కలం)



జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో ఉన్నత విద్యా అవకాశాల విస్తరణకు మరో కీలక అడుగు పడింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల కింద రూ.10 కోట్ల వ్యయంతో ధర్మపురిలో నూతన డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ముందుకు వచ్చింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ ఫలితంగా బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో హెచ్ఏఎల్ ప్రతినిధులు, జగిత్యాల జిల్లా యంత్రాంగం మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరింది. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, హెచ్ఏఎల్ హైదరాబాద్ చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ ఎ.వి. మురళీకృష్ణ, డీజీఎం (హెచ్ఆర్) సూర్యకాంత్ రౌత్, సీనియర్ మేనేజర్ (హెచ్ఆర్) ఎస్. సత్యనారాయణ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యాభివృద్ధే సమాజ అభ్యున్నతికి మూలాధారమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లో విద్యా మౌలిక వసతుల కల్పన ద్వారా సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ధర్మపురి, వెల్గటూరు, పెగడపల్లి, గొల్లపల్లి తదితర మండలాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు ఈ డిగ్రీ కళాశాల వరంగా మారనుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుందని అన్నారు. నూతన కళాశాల భవనం ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలతో నిర్మించబడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ యువతలో ఉన్నత విద్యపై ఆసక్తి పెరిగి, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని పేర్కొన్నారు. సిఎస్ఆర్ నిధులను సామాజికాభివృద్ధికి వినియోగిస్తూ విద్యా రంగానికి హెచ్ఏఎల్ సంస్థ అందిస్తున్న సహకారం ఆదర్శప్రాయమని పేర్కొంటూ, హెచ్ఏఎల్ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండి) కె. రవి, యాక్సెసరీస్ కాంప్లెక్స్ (ఏసి) ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ( సీఈఓ) ఎం. సత్యనారాయణ, హెచ్ఏఎల్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి) రామమోహనరావు, హెచ్ ఏ ఎల్ హైదరాబాద్ చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ శ్రీ ఎ.వి. మురళీకృష్ణతో పాటు హెచ్ ఏ ఎల్ యాజమాన్యానికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ధర్మపురి ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సిఎస్ఆర్ నిధుల కింద ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సహకరించిన హెచ్ ఏ ఎల్ సంస్థ ప్రతినిధులను మంత్రి ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు కలెక్టర్ రాజాగౌడ్, మంత్రి ఓఎస్డీ వై.జె. విజయ్ కుమార్, జిల్లా అధికారులు, హెచ్ ఏ ఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ఎస్సి న్యాయ శాస్త్ర పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 24:




జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ద్వారా 2025-26 సంవత్సరానికి జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు చెందిన న్యాయ శాస్త్ర పట్టభద్రులు శిక్షణ భృతి, న్యాయ శాస్త్ర గ్రంథాలు, ఫర్నిచర్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ ప్రకటనలో తెలిపారు. 39 సంవత్సరాల లోపు న్యాయ శాస్త్ర పట్టభద్రులకు 3 సంవత్సరాల పాటు న్యాయ పరిపాలనలో శిక్షణ నిమిత్తం జిల్లాలోని లా అధికారులకు అటాచ్ చేయడం జరుగుతుందని, శిక్షణ కాలంలో నెలకు 3 వేల రూపాయల చొప్పున శిక్షణ భృతి, న్యాయ శాస్త్ర గ్రంథాలు, ఫర్నిచర్ కొనుగోలు నిమిత్తం ఒకసారి 50 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల న్యాయ శాస్త్ర పట్టభద్రులు ఆన్ లైన్ లో జ్బూాబూా-ఫ్ట్రజూం://ఠవశ్రీఖఅస్త్రుఖుఝవజూఖుం.ఎన్త్రన్త్ర.స్త్రశీజ.ఱఅ లో జూలై 31వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు భారత్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉండాలని, సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంత వాసులకు 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల ఆదాయం ఉన్నట్లు మీ -సేవా ద్వారా జారీ చేయబడిన ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సంబంధిత దరఖాస్తు, పత్రాలను సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా షెడ్యూల్డ్ కులాల శాఖ కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చని తెలిపారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 24:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్యారంగాన్ని బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ కోటేష్ పరామర్శించిన సరిత తిరుపతయ్య



జోగులంబ గద్వాల జిల్లా

కర్నూల్‌లోని కామినేని హాస్పిటల్లో కాలు శస్త్రచికిత్స అనంతరం చికిత్స పొందుతున్న బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ కోటేష్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమైక్య చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య ఆసుపత్రికి చేరుకొని ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత వైద్య అధికారులతో మాట్లాడి కోటేష్ ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ప్రజల పట్ల తన అనుబంధాన్ని, నాయకత్వ బాధ్యతను మరోసారి చాటిచెప్పారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎల్లప్ప, పెద్దపల్లి సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, బోరుబండి వీరన్నతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి

### రోడ్డు భద్రతలో పోలీసులే ఆదర్శం కావాలి

### మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీలో ఎస్పీ డి.జానకి ఆదేశాలు

మహబూబ్‌నగర్, జూన్ 20.అక్షర కలం



: పెండింగ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంతో పాటు నేర నియంత్రణలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డి.జానకి పోలీసు అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీలలో భాగంగా మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆమె మంగళవారం తనిఖీ చేశారు.

స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, కేసుల పురోగతి, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బైండోవర్ కేసులను క్షుణ్ణంగా పరిశీలించారు. నేరప్రవృత్తి కలిగిన వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించి, శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ స్టేషన్ నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి

రోడ్డు భద్రతా నియమాల అమలులో పోలీసులే ఆదర్శంగా నిలవాలని ఎస్పీ స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి పోలీస్ సిబ్బంది హెల్మెట్, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. విధి నిర్వహణలో భాగంగా భద్రతా నియమాలను పాటిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది వినియోగిస్తున్న హెల్మెట్లను ఎస్పీ స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన ఎస్పీ వారి శాఖాపరమైన అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ తనిఖీలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ గాంధీ నాయక్, ఎస్సై విజయ్ కుమార్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా డుమ్మా... షోకాజ్!

కేజీబీవీపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

గైర్హాజరైన స్పెషల్ ఆఫీసర్‌కు నోటీసు

తరగతుల్లో లేకుండా వరండాల్లో ఉపాధ్యాయులు.. ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

విద్యార్థులతో ముఖాముఖి.. భోజనం, వసతులపై ఆరా

గండీడ్ పీహెచ్‌సీలో వైద్య సేవలపై సమీక్ష

గండీడ్, జూన్ 24. అక్షర కలం :



జిల్లాలో విద్య, వైద్య సేవల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. గండీడ్ మండలంలో బుధవారం ఆకస్మికంగా పర్యటించిన ఆమె మహమ్మదాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), గండీడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లను తనిఖీ చేసి సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన మహమ్మదాబాద్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.

ముందుగా కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. స్పెషల్ ఆఫీసర్ కుమారి శివలీల ఉన్నతాధికారుల రాతపూర్వక అనుమతి లేకుండా గైర్హాజరైనట్లు గుర్తించి చర్యలకు ఆదేశించారు. కలెక్టర్ సూచనల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

తనిఖీ సందర్భంగా కొందరు ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కాకుండా వరండాల్లో ఉండటాన్ని గమనించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నిర్ణీత టైమ్‌టేబుల్ ప్రకారం బోధన నిర్వహించాలని సూచించారు. విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థులతో నేరుగా ముచ్చట

8వ, 10వ తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. పాఠశాలలో బోధన నాణ్యత, హాస్టల్ సౌకర్యాలు, ఉదయం అల్పాహారం, భోజన నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. వేసవి సెలవుల అనంతరం ఎప్పుడు చేరుకున్నారో, ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు.

స్టోర్‌రూమ్‌పై సూచనలు

హాస్టల్ స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ కూరగాయలను పరిశుభ్రంగా, పద్ధతిగా నిల్వ చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న కేజీబీవీ నూతన భవన పనులను తనిఖీ చేసి కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణ పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని మండల విద్యాధికారికి సూచించారు.

పీహెచ్‌సీలో వైద్య సేవలపై ఆరా

అనంతరం గండీడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రి పనితీరును సమీక్షించారు. రోజువారీ ఓపీ నమోదు, మందుల లభ్యత, గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారిని ప్రశ్నించారు. ఆసుపత్రిలో ప్రసవం జరిగిన మహిళతో మాట్లాడి వైద్య సేవల నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు.

ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారికి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జనార్ధన్, వైద్యాధికారి డా. చందు, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్కిన్ వ్యాధిపై అప్రమత్తమే రక్షణ.. జూలపల్లిలో భారీగా టీకాల కార్యక్రమం ప్రారంభం



మహమ్మదాబాద్, జూన్ 24. అక్షర కలం : లంపి స్కిన్ (చర్మంపై దద్దుర్లు వచ్చే వైరల్ వ్యాధి) బారిన పశువులు పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో జూలపల్లి గ్రామంలో బుధవారం ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ గుండుమల్ల పద్మ నర్సింహులు, ఉప సర్పంచ్ కొమ్ము కిష్టయ్య, వార్డు సభ్యులు బి.శివ, ఎం.నరేష్ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుండుమల్ల పద్మ నర్సింహులు మాట్లాడుతూ గ్రామంలో అధిక సంఖ్యలో రైతులు పశుపోషణపైనే ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తున్నారని, పశుసంపదే రైతుకు ప్రధాన ఆస్తి అని అన్నారు. లంపి స్కిన్ వంటి అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా పశువైద్య శాఖ సూచనల మేరకు ప్రతి పశువుకు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందస్తు నివారణే ఉత్తమమని పేర్కొన్నారు. పశువులకు అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సొంత వైద్యం చేయకుండా వెంటనే వెటర్నరీ వైద్యులను సంప్రదించాలని కోరారు. అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తే పశుసంపదను వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. గ్రామంలోని ప్రతి రైతు ఈ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు బుధ, గురువారాల్లో గ్రామంలో కొనసాగనున్నాయని తెలిపారు. మూడు నెలల నుంచి 18 నెలల వయస్సు ఉన్న దూడలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని, టీకాల కోసం గ్రామానికి వచ్చిన పశు వైద్య సిబ్బందిని సంప్రదించాలని రైతులకు సూచించారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి....

### - జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్...


మెదక్ /కొల్చారం జూన్ 24(అక్షర కలం):-



పల్స్ పోలియోను విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్ అధికారులకు ఆదేశించారు. బుధవారం మత శిశు సంరక్షణ దవాఖానలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో ఈనెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి అని కోరారు జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు మొత్తం 75,496 మంది వీరికి 457 బూతులు ఏర్పాటు చేసి మొబైల్ టీంలు , ట్రాన్సిస్ట్ టీమ్స్, 872 ఏర్పాటు చేసి 1828 మంది ఏఎన్ఎమ్స్ ఆశాలు డాక్టర్లు విధులు నిర్వహించినట్లుగా చేయడం జరిగినది. 125 హైరిస్ ఏరియాను గుర్తించి అందులో 657 చిల్డ్రన్ లను గుర్తించడం జరిగినది ఈ కార్యక్రమమును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఒక్క పిల్లవాడు కూడా తప్పిపోకుండా 100% అందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలని డి ఎం హెచ్ ఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నిక

మందమర్రి, జూన్ 24 అక్షర కలం:




కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గాన్ని నియమించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కదారి జీవన్ కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు డిసిసి జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డికి ప్రతిపాదిత జాబితాను అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా మాసు సంతోష్ కుమార్, కొండగొర్ల సుమలత, ప్రధాన కార్యదర్శులుగా ఓదెల సంపత్ రావు, ఆకుల అంజయ్య, మేడ రాజన్న, గజ్జె మహేందర్, స్పోక్స్ పర్సన్ గా ఎగుడు రాయమల్లు, కార్యదర్శులుగా పెంచాల రాజలింగు, పైరాల శ్రీనివాస్, నర్సింగోల్ తిరుపతి, గొల్లపల్లి వెంకటేష్ గౌడ్, జరుకుల గోపాల్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జాడి శంకర్, సుంకరి నంబయ్య, కుంటాల పోచయ్య, రాచకొండ కమల మోహన్ రావు, అనగందుల శ్రీనివాస్, ఐతే పోచం, దినేని రమేష్, ఎస్లావత్ ప్రేమ్ సాగర్, మీడియా కమ్యూనికేషన్ ప్రతినిధిగా కొండపర్తి ప్రదీప్, సోషల్ మీడియా ప్రతినిధిగా దుర్గం రాజ్ కుమార్ లను నియమించడం జరిగిందన్నారు. నియమించబడిన సభ్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కృషి చేయాలని సూచించారు. ప్రజలతో మరింత దగ్గరై, వారితో మమేకమై, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
సంపాదకీయం...

# దేశంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రం !

దేశంలో రాజకీయాలు అనూహ్య మలుపు తిరుగుతున్నాయి. ప్రధాన పార్టీలన్నీ డంగయిపోతున్నాయి. బెంగాల్ ఫలితాల తరవాత మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆమెను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ మెజార్టీ ఎమ్మెల్యేలు తీర్మానం చేశారు. ఇక మహారాష్ట్రలో బాలథాక్రే స్థాపించిన శివసేన దాదాపు అంతర్ధానం అయ్యే దుస్థితిలో ఉంది. యూపిలో అఖిలేశ్ పార్టీలో సైతం ముసలం పుట్టింది. ఇదంతా యాదృచ్ఛికంగా జరుగుతన్నదని భావించడానికి లేదు. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు వీగిపోయిన తరవాత అధికార బిజెపి వేస్తున్న ఎత్తులకు ప్రాంతీయ పార్టీలు చిత్తవుతున్నాయి. ఇదే ఆయా పార్టీల పునాదులను పెకిలిస్తోందని భావించాలి. ఇదంతా కూడా మళ్లీ డీ లిమిటేషన్, మహిళా బిల్లును గట్టెక్కించే పనిలో అధికార పార్టీ చేస్తున్న కసరత్తుగానే గుర్తించాలి. ఈసారి ఈ రెండు బిల్లును ఎలాగైనా గట్టెక్కించే పనిలో మోడీ ద్వయంయ ఉన్నట్లుగా అర్థం అవుతోంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ముసాయిదాను సిద్ధం చేసినా పార్లమెంట్‌లో తగిన మద్దతు దక్కుతుందన్న నమ్మకం కలిగితేనే ఈ బిల్లును సభ ముందుకు తీసుకురావాలని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ చట్టం ఆమోదం పొందాలంటే లోక్‌సభ.. రాజ్యసభల్లో మూడింట రెండు వంతుల ప్రత్యేక మెజారిటీ సాధించాలి. అంతటితో ఈ పక్రియ పూర్తి కాదు. దేశంలోని కనీసం సగంరాష్ట్రాల శాసనసభలు ఈ బిల్లును ఆమోదించి తీరాల్సి ఉంటుంది. సంఖ్యాబలంపై పూర్తి ధీమా వచ్చాకే ఎన్డీయే సర్కార్ ఈ మహిళా బిల్లును అధికారికంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. గతంలో జరిగిన అవమానానికి బద్లా తీసుకునే పనిగా కూడా భావిస్తున్నారు. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ల అమలుపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఈ బిల్లును అమలులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తెరవెనుక పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తోందనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. డీలిమిటేషన్.. సీట్ల పెంపు లాంటి కీలక అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ ఓ సరికొత్త ముసాయిదాను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ వర్షాకాల సమావేశాల్లోనే దీనిని గట్టెక్కించే పనిలో భాగగంఅ బలాన్ని పెంచుకునే ఎత్తులో బిజెపి ఉన్‌ట్లు స్పష్టం అవుతోంది. గతంలో ప్రతగిపాదించినట్లుగానే లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను ఏకంగా 50 శాతం పెంచే ఆలోచనలో మోడీ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలన్న డిమాండ్ దశాబ్దాలుగా ఉంది. ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు వ్యతిరేకించడంతో అది వీగిపోయింది. బెంగాల్, తమిళనాడు ఎన్నికల తర్వాత విపక్షాల బలం తగ్గడంతో మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్ర ప్రభుత్వం వేగంగా పావులు కదుపుతోంది. మరింత పకడ్బందీగా 133వ రాజ్యాంగ సవరణను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. ముఖ్యంగా సీట్ల పునర్విభజన సమయంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి వస్తున్న అభ్యంతరాలకు చెక్ పెట్టేలా ఈ కొత్త ముసాయిదాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ స్థానాల పెంపు వల్ల జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే.. రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తిని 1971 జనాభా లెక్కల ఆధారంగానే కొనసాగించాలని కేంద్రం గట్టిగా భావిస్తోంది. అదే సమయంలో ఒక రాష్ట్రం పరిధిలో నియోజకవర్గాల సరిహద్దుల మార్పునకు మాత్రం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు ప్రచారం సాగుతోంది.ప్రభుత్వం సిద్ధం చేసిన ఈ కొత్త ముసాయిదా లో అత్యంత కీలకమైన అంశం చట్టసభల స్థానాల పెంపు. లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను భారీగా పెంచబోతున్నారు. వీలైనంత వరకు అన్ని చోట్లా ఏకంగా 50 శాతం మేర సీట్లను పెంచాలని కేంద్రం భావిస్తోంది.. సాధ్యమైనంత వరకు 50 శాతం పెంపు విధానాన్ని అమలు చేసి.. మహిళలకు తగినన్ని సీట్లు కేటాయించాలని చూస్తున్నారు. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 55, 81, 82తో పాటు 170, 330లకు మార్పులు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న డీలిమిటేషన్ బిల్లులో కూడా తగిన సవరణలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో ఏర్పాటు చేయబోయే నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ ఈ కొత్త సూత్రాల ఆధారంగానే తన పనిని కొనసాగించాల్సి ఉంటుంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే ముందుగా సభలో మొత్తం సభ్యుల సంఖ్య పెరగాలి. అప్పుడే సిట్టింగ్ ఎంపీలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఈ సీట్ల పెంపు పక్రియతో కేవలం మహిళలకే కాకుండా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కూడా భారీగా రాజకీయ లబ్ది చేకూరనుంది. తాజా ప్రతిపాదనల ప్రకారం చూస్తే.. లోక్‌సభలో ఎస్సీ స్థానాలు ప్రస్తుతమున్న 84 నుంచి ఒకేసారి 136కు పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అలాగే ఎస్టీల స్థానాలు కూడా 47 నుంచి 70కి పెరగనున్నాయి. ఈ మార్పు చేయడం ద్వారా లోక్‌సభలో షెడ్యూల్డ్ కులాలకు దక్కాల్సిన పూర్తి 16 శాతం కోటా వారికి అందుతుంది. పెరిగిన ఈ కొత్త స్థానాల్లో మహిళా రిజర్వేషన్లను వర్టికల్ విధానంలో పక్కాగా




అమలు చేస్తారని ప్రచారం. అంటే పెరిగిన ఎస్సీ.. ఎస్టీ స్థానాల్లో కూడా మూడో వంతు సీట్లను ఆయా వర్గాలకు చెందిన మహిళలకే కేటాయిస్తారు. ఈ మొత్తం రాజకీయ పక్రియను 2029 సాధారణ ఎన్నికల నాటికి పూర్తి చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. డీలిమిటేషన్ విషయంలో పలు రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని.. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపేలా ప్రధానమంత్రి కార్యాలయం ఇప్పటికే ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే ఈ భారీ నిర్ణయం అమలు చేయడం ప్రభుత్వానికి అంత సులభం కాదు. దీనికోసం చట్టసభల్లో స్పష్టమైన సంఖ్యాబలం అత్యవసరం. అందుకే ఇప్పుడు ఆయా పార్టీల్లో పగుళ్లు పడుతు న్నాయి. బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో దాదాపు ఆయా ప ఆర్టీలకు వణుకు పుట్టించేలా చీలికలు మొదలయ్యాయి. దీంతో లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజార్టీ కోసం యత్నాలు మొదలయ్యాయని భావించాలి. తమిళనాడులో కూడా డిఎంకె పరోక్షంగా మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు. కాంగ్రెస్‌పై గుర్రుగా ఉన్న ఆ పార్టీ,ఇండి కూటమితో కలసి వెళ్లకపోవచ్చు. మొత్తంగా రానున్న రోజుల్లో ఈ ముఖచిత్రం మరింత స్పష్టంగా ఆవిష్కృతం కానుంది.

# అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

## కరీంనగర్ ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 24:

2026-27 విద్యా సంవత్సరానికి గాను కరీంనగర్ లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్, 10వ తరగతి తెలుగు మీడియం లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల వయసు 6 నుండి 14 సంవత్సరాల మధ్య ఉండాలని, అంధ బాల బాలికలు ఉత్తర తెలంగాణ రాష్ట్ర నివాసులై ఉండాలని, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, వరంగల్ జిల్లాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పాఠశాలలో ఉచిత విద్య, పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫామ్, పాదరక్షలు, వసతి గృహ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు సదరం, యుడిఐడి దివ్యాంగ ధ్రువపత్రం, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బదిలీ సర్టిఫికెట్, 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో కరీంనగర్ లోని విజయపురి కాలనీ, మల్కాపూర్ రోడ్డులో గల ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో అందించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9701190127, 9440338424 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు

## అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా

## అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



బుధవారం పెద్దమందడి మండల కేంద్రంలోని బీసీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఇటీవల హాస్టల్‌లో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. హాస్టల్ విద్యార్థుల సంఖ్య, వసతి గృహ నిర్వహణపై ఆరా తీశారు. హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వంటశాలను పరిశీలించి, వంట గ్యాస్ కనెక్షన్ తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఉత్తమ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. హాస్టల్‌కు ప్రహరీ గోడ నిర్మాణం అవసరమని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పెద్దమందడి జడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాల భవనాలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరుగుదొడ్డి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాలకు అవసరమైన ఇతర మౌలిక వసతుల కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా పెద్దమందడిలో చేపట్టిన అవగాహన ర్యాలీ ని కలెక్టర్ పరిశీలించి, ప్రజల్లో ఎస్ ఐ ఆర్ పై విస్తృత అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

మండలకేంద్రం లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. షేర్‌వాల్ టెక్నాలజీతో సుజాత అనే లబ్ధిదారులు నిర్మిస్తున్న గృహాన్ని సందర్శించి పరిశీలించారు. నిర్మాణ వ్యయం, పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. తక్కువ వ్యయంతో, వేగవంతంగా గృహ నిర్మాణం చేపట్టేందుకు ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. షేర్‌వాల్ టెక్నాలజీని మరింత మంది ప్రజలకు చేరవేసి ప్రోత్సహించాలని ఎంపీడీవోను ఆదేశించారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో షేర్‌వాల్ టెక్నాలజీకి అవసరమైన అల్యూమినియం మెటీరియల్‌ను కొనుగోలు చేసి జిల్లాలో ఈ నిర్మాణ విధానాన్ని విస్తృతంగా ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరో ఇద్దరు లబ్ధిదారులు నాగమ్మ, కృష్ణయ్యల ఇండ్లను సందర్శించి ఇండ్ల నిర్మాణాల కోసం వారికి అవుతున్న ఖర్చు గురించి ఆరా తీశారు. ఇంటి నిర్మాణం కోసం ఎక్కడ అప్పు తీసుకోవద్దని లబ్ధిదారులకు సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలను ఇప్పించే సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ విటోభా, తహసీల్దార్ మల్లికార్జున,ఎంపీడీఓ పరిణత సర్పంచ్ నాగమ్మ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు నూరైనా కె.సి. ఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం

## బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీ భవిష్యత్తుకు కీలకం.

## మంత్రి ప్రక్రియను నాయకులు,కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని,

వనపర్తి జూన్ 24 ప్రతినిధి అక్షర కలం వై రమేష్



సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిధులుగా సింగిరెడి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి మెట్టు.శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి పాల్గొని బూత్ లెవెల్ ఏజెంట్లకు మంత్రి ప్రక్రియను సోదాహరణంగా వివరించారు.మంత్రి కార్యక్రమం 3నెలల పాటు జరగనుందని మొదటి నెల చాలా ప్రాముఖ్యమైనది కాబట్టి పార్టీ ఏజెంట్లతో పాటు నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొని విజయవంతం చేయాలి అని పిలుపు నిచ్చారు. ఓటర్ల సవరణ కార్యక్రమంతో పాటు ఎక్కడిక్కడ ప్రజా సమస్యలు గుర్తించి పార్టీ దృష్టికి తీసుకురావాలని ఆరు నూరైనా ఈసారి కె.సి.ఆర్ ని ముఖ్యమంత్రిగా చూడాలన్న బలమైన కోరిక ప్రజలలో బలంగా ఉందని ప్రజల ఆకాంక్ష మేరకు నాయకులు,కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నూరైనా మళ్ళీ కె.సి.ఆర్ కావడం తథ్యం. కె.సి.ఆర్ ని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషిచేద్దాం.ఓటర్ల జాబితా సవరణలో నాయకులు,కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి.సరిహద్దు రాష్ట్రాల పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించడానికి వచ్చింది.మంత్రి ని బూచిగా చూపెట్టి ఓట్లు తొలిగించే ప్రమాదం.బూతు లెవల్ ఏజెంట్లు పార్టీకి కీలకం. నాయకులు కూడా తప్పనిసరిగా సర్ ప్రక్రియలో పాల్గొనాలి. బూతు లెవల్ ఏజెంట్లకు పార్టీలో ప్రాధాన్యం.316 బూతులను నాయకులు నాతో పాటు పర్యవేక్షించాలి.సర్ ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకోవాలి. మన బి.ఎల్.ఏలు చట్టబద్ధమైన బాధ్యులు. మన బి.ఎల్.ఏలు ఓటర్ల సవరణతో పాటు ప్రజా సమస్యలు గుర్తించాలి.ప్రజలకు సంబంధించిన మొత్తం సమాచారం మన పార్టీకి అందుబాటులో ఉండాలి. డిజిలైటేషన్ వల్ల ఒక్క ఓటు మాత్రమే హక్కుగా ఉంటుంది.మెట్టు.శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి నాయకులు, కార్యకర్తలు పట్టుదలతో ఉన్నారు.ఇప్పటికీ,ఇప్పుడు ఎన్నికలు పెడితే 14నియోజకవర్గాలు గెలుస్తాం. రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర కె.సి.ఆర్ ది లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చిన ఘనత నిరంజన్ రెడ్డి గారిది.ఏ నోట విన్నా కె.సి.ఆర్ రావాలి అంటున్నారు.మాజీ మంత్రి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి.బూతు లెవల్ ఏజెంట్లు బి.ఆర్.ఎస్ సైనికులుగా పనిచేయాలి. అర్హుల ఓట్లు కాపాడాలి,అనర్హుల ఓట్లు తొలగించడం బి.ఎల్. ఏల కర్తవ్యం. మన పార్టీ ఓటర్లను విధిగా కాపాడుకోవాలి.బీహార్ లో 50లక్షల ఓట్లు తొలగించారు,కలకత్తాలో 70లక్షల ఓట్లు తొలగించారు.తెలంగాణలో కూడా ఓట్లు తొలిగించే ప్రమాదం ఉంది.ధనికులకైనా, పేదలకైనా ఓటు వజ్రాయుధం. ఓటర్ల సవరణలో ప్రతిపక్ష పార్టీల పాత్ర హక్కును కల్పించింది బి.ఆర్.ఎస్ పార్టీ.ఓటర్ల నమోదు ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు క్రియాశీలకంగా వ్యవహరించాలి.జులై 31నుండి ఆగస్టు 30వరకు అభ్యంతరాల స్వీకరణ. ఆగస్టు30నుండి సెప్టెంబర్ 25వరకు విచారణ.అక్టోబర్ నెలలో ఓటర్ల తుది జాబితా. వనపర్తి అభివృద్ధి చెందాలంటే మళ్ళీ గౌరవ నిరంజన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు.

ఈ సమావేశములో గట్టు యాదవ్ ,బి.లక్ష్మయ్య,వాకిటి.శ్రీధ ర్,పలుస.రమేష్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి నందిమల్ల.అశోక్,కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి,కర్రెస్వామి,వనం.రాము లు,దిలీప్ రెడ్డి, కె.మాణిక్యం, బి.బాలరాజు,వేణు యాదవ్, రాళ్ళ.కృష్ణయ్య,శివ రామ్ రెడ్డి, వెంకట్ స్వామి, గంధం.పరంజ్యోతి, ఆవుల. రమేష్ పెద్దింటి. వెంకటేష్, రాజశేఖర్,ఎద్దుల. సాయికుమార్,వెంకట్ సాగర్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్,మతీన్,సునీల్ వాల్మీకి,చిట్యాల.రాము,హేమంత్ ముదిరాజ్, వడ్డే.రమేష్, మహేశ్వర్ రెడ్డి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నోటు పుస్తకాలు, ఆట వస్తువులు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

గద్వాల జిల్లా కేంద్రంలోని పాత ఎస్పీ కార్యాలయం సమీపంలో ఉన్న 'మన' డ్రగ్స్ డీ-అడిక్షన్ వ్యసన విముక్తి కేంద్రాన్ని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో చికిత్స పొందుతున్న వారి కోసం నిర్వాహకులకు నోటు పుస్తకాలను, ఆట వస్తువులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మద్యపానం, డ్రగ్స్, ఆల్కహాల్, తంబాకు వంటి రకరకాల మత్తు పదార్థాలకు బానిసలైన వారిని ఆ వ్యసనాల నుంచి దూరం చేసి, వారికి పునరావాసం కల్పించడమే ఈ కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మత్తు పదార్థాలు ఉపయోగించే వారిపై ప్రతిరోజూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, వారికి కౌన్సిలింగ్, ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యసనపరులు తమ అలవాట్లను మానుకుని సాధారణ జీవితం గడిపేలా ఇక్కడ అన్ని వసతులతో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను, గద్వాల్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ కుమార్ మరియు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ఈరోజు కెటి దొడ్డి మండల కేంద్రంలో పాగుంట గ్రామం లో క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించిన డికె.స్నిగ్ధ రెడ్డి ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూక్రీడాకారులు గెలుపు ఓటమిలో సమానంగా స్వీకరించాలి దేశ ప్రతిష్టను పెంచుతూ క్రీడాకారులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూ



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఖేలో ఇండియా కార్యక్రమం తీసుకొని నూతన ఉత్తేజాన్ని యువతలో నింపుతున్నారు. ఓడిపోయిన వారు కృంగిపోకుండా గెలుపు దిశగా పయనించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఉత్తేజపరుస్తూ ప్రోత్సహిస్తున్నారువిద్యతో పాటు క్రీడ నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి అని కోరారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే,ఓడిపోయినా నిరుత్సాహ పడకుండా స్నేహపూర్వకంగా క్రీడలను ఆడి, ఓడిపోయినా ఓటమి విజయానికి నాందిగా భావించాలని పేర్కొన్నారు....గ్రామీణ ప్రాంతాల క్రీడా నైపుణ్యంతో జిల్లా, జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని అన్నారు ..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,మండల అధ్యక్షుడు శ్రీ పాద రెడ్డి, పాగుంట సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ నర్సిరెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు ఎర్ర బీమ్ రెడ్డి,బబుల్ రెడ్డి ,హన్మి రెడ్డి, దేవేందర్,సూర్య కాంత్ రెడ్డి, కృష్ణ కాంత్, నబీ సాబ్, పవన్, కొండన్న,గోవిందు,బెల్లం నరసింహులు రామకృష్ణ, సతీష్, తిరుమల్ ,వంశీ తదితరులు ఉన్నారు..

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట

# హర్షిత్ రాణా రీ-ఎంట్రీ..!?

ఇండియా ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణాకు సంబంధించిన ఒక బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. అఫ్గానిస్తాన్‌తో శనివారం చెన్నైలో జరగబోయే లాస్ట్ వన్డే మ్యాచ్ కోసం అతన్ని ఇండియన్ క్రికెట్ టీమ్ స్క్వాడ్‌లోకి సెలెక్ట్ చేశారు. త్రీ-మ్యాచ్ వన్డే సిరీస్‌లో ఫస్ట్ రెండు మ్యాచ్‌లు గెలిచిన ఇండియా ఆల్రెడీ 2-0 తో సిరీస్ కైవసం చేసుకుంది. ఇప్పుడు క్లీన్‌స్వీప్ టార్గెట్‌గా పెట్టుకున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆర్మీకి హర్షిత్ రాణా రాక మరింత బలాన్ని ఇచ్చింది. టీ20 వరల్డ్ కప్ 2026 కు ముందు ముంబైలో సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్ టైమ్‌లో హర్షిత్ మోకాలి గాయానికి గురయ్యాడు. దీంతో ఆ మెగా టోర్నమెంట్‌తో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఐపీఎల్ కు కూడా కంప్లీట్‌గా దూరమయ్యాడు. గాయం తర్వాత హర్షిత్ రాణా చాలా రోజులు క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) లో చేరిన హర్షిత్, అక్కడ తన రిహాబిలిటేషన్‌ను సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకున్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాత చెన్నై వేదికగా అఫ్గానిస్తాన్‌తో జరిగే మ్యాచ్ కోసం టీమ్‌తో జాయిన్ అయ్యాడు. “బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ పూర్తి చేసుకున్న హర్షిత్ రాణా చెన్నైలో వన్డే స్క్వాడ్‌తో కలిశాడు” అని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఒక మీడియా రిలీజ్ లో స్పష్టం చేశారు. 24 ఏళ్ల హర్షిత్ రాణా ఇండియా తరఫున ఇప్పటివరకు 14 వన్డేలు ఆడి 27.38 యావరేజ్, 6.21 ఎకానమీ రేట్‌తో 16 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగిన హోమ్ టీ20ఐ సిరీస్‌లో అతను లాస్ట్ టైమ్ ఇండియా జెర్సీలో కనిపించాడు. అయితే గాయం నుంచి కోలుకున్న వెంటనే అతనికి సెలెక్టర్లు వరుస ఛాన్సులు ఇస్తున్నారు. అఫ్గాన్ మ్యాచ్‌తో పాటు రాబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్లలో ఆడే ఇండియా స్క్వాడ్‌లో కూడా హర్షిత్‌కు ప్లేస్ దక్కింది. ఈ రెండు టూర్లలో ఇండియా మొత్తం ఏడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న హర్షిత్ రాణా చేపాక్ పిచ్‌పై ఎలాంటి ఇంపాక్ట్ చూపిస్తాడనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. సిరీస్ ఆల్రెడీ ఇండియా సొంతం అవ్వడంతో లాస్ట్ వన్డేలో బెంచ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చే యోచనలో మేనేజ్మెంట్ ఉంది. చెన్నై మ్యాచ్ కోసం బీసీసీఐ అనౌన్స్ చేసిన అప్‌డేటెడ్ స్క్వాడ్ చూస్తే.. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా ఉన్నారు. స్పిన్‌కు సపోర్ట్ చేసే చెన్నై పిచ్‌పై అఫ్గాన్‌ను క్లీన్‌స్వీప్ చేసి సిరీస్‌ను పర్ఫెక్ట్‌గా ముగించాలని టీమిండియా ప్లాన్ చేస్తోంది.






# సౌత్‌కొరియాపై మెక్సికో గ్రాండ్ విక్టరీ


2026 ఫిఫా ప్రపంచకప్?లో మెక్సికో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. గ్రూప్ ఏ లో భాగంగా తాజాగా గ్వాడలజారాలో స్టేడియంలో దక్షిణ కొరియాతో జరిగిన మ్యాచ్?లో మెక్సికో 1-0 తేడాతో నెగ్గింది. 50వ నిమిషంలో గోల్ సాధించిన రోమో మెక్సికో జట్టులో హీరోగా నిలిచాడు. తాజా విజయంతో ఈ ఫిఫా వరల్డ్?కప్?లో రౌండ్ ఆఫ్ 32కు అర్హత సాధించిన తొలి జట్టుగా మెక్సికో నిలిచింది. ఈ వరల్డ్?కప్?లో అత్యుత్తమ జట్లైన మెక్సికో-దక్షిణ కొరియా మ్యాచ్? అనుకున్నట్లే హోరాహోరీగా సాగింది. రెండు పటిష్ఠమైన జట్ల మధ్య పోరు అభిమానులకు కిక్ ఇచ్చింది. తొలి అర్ధభాగం హోరాహోరీగా సాగింది. బంతిని మెక్సికోనే ఎక్కువగా నియంత్రించింది. ప్రత్యర్థిపై దాడి చేయడానికి ప్రయత్నించింది.

# టోర్నీ మొత్తానికి దూరమైన శ్రేయాంక పాటిల్

మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. జట్టు ప్రధాన స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ చీలమండ గాయంతో ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఆమె స్థానంలో ప్రేమా రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు. నెదర్లాండ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో బంతిని అడ్డుకునే ప్రయత్నంలో శ్రేయాంక పాటిల్ కుడి చీలమండకు తీవ్ర గాయమైంది. తీవ్ర నొప్పితో బాధపడిన ఆమె కనీసం నడవలేకపోవడంతో స్ట్రెచర్ సాయంతో స్టేడియం బయటకు తీసుకెళ్లారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ టెస్ట్‌ల్లో ఆమె చీలమండ స్నాయువు చిరిగిపోయినట్లు తేలింది. ఫలితంగా ఆమె ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ ఐసీసీ ప్రకటనను విడుదల చేసింది. 'ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 'ఈవెంట్ టెక్నికల్ కమిటీ' భారత జట్టులో శ్రేయాంక పాటిల్ స్థానాన్ని ప్రేమ రావత్‌తో భర్తీ చేయడానికి ఆమోదం తెలిపింది. బుధవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు శ్రేయాంక కుడి మడమకు గాయం కావడంతో ఆమె ఈ టోర్నీ నుంచి తప్పుకుంది. ఈ నేపథ్యంలో ఆమె స్థానంలో రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు.' అని ఐసీసీ తన అధికారిక ప్రకటనలో పేర్కొంది. గతంలో చేతి వేలికి ఫ్రాక్చర్ కావడం వల్ల 2024 ప్రపంచకప్‌కు దూరమైన 23 ఏళ్ల శ్రేయాంక పాటిల్.. ఇప్పటి వరకు 24 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 29 వికెట్లు తీసింది. శ్రేయాంక పాటిల్ స్థానంలో జట్టులోకి వచ్చిన ప్రేమా రావత్.. ఉత్తరాఖండ్‌కు చెందిన ఒక లెగ్ స్పిన్నర్. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్‌సీబీకి ప్రాతినిధ్యం వహిస్తుంది.




అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA



# ప్రేక్షకుల దృక్కోణం మారింది

### అందుకే జాగ్రత్తలు తీసుకుంటున్నా: సాయిదుర్గా తేజ్

సాయి దుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్.కె.పి దర్శకత్వంలో రానుంది. ఈ సినిమా విడుదల ఆలస్యం కావడంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. తాజాగా ఈ ఆలస్యంపై సాయి దుర్గా తేజ్ స్పందించారు. సినిమాల ఎంపికలో తాను ఎందుకు ఇంత సమయం అవసరమవుతోందో వివరించారు. ప్రస్తుతం ప్రేక్షకులు ఓటీటీల్లో ఎన్నో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు వీక్షిస్తున్నట్లు తెలిపారు. అన్ని జానర్‌లలోని కంటెంట్ గురించి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రేక్షకుల ఆలోచనల్లో మార్పు వచ్చిందని అందుకే తన సినిమాల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాళ్లను మెప్పించాలంటే కథల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించక తప్పదన్నారు. అందుకే కాస్త సమయం పడుతోందని స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తన సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా శ్రమిస్తున్నట్లు గతంలో సాయి దుర్గా తేజ్ తెలిపారు. దర్శకుడు రోహిత్ విజన్ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా తన కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని చెప్పారు.



# కలెక్షన్లలో మా ఇంటి బంగారం దూకుడు

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. దాదాపు మూడు సంవత్సరాల విరామం తర్వాత సమంత నుంచి వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ విజయపథంలో కొనసాగుతోంది. మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ మూవీ, వీకెండ్‌లో మరింత జోరు చూపించి భారీ కలెక్షన్లను నమోదు చేసింది. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలకు కనిపించే స్థాయిలో 'మా ఇంటి బంగారం'కు ప్రేక్షకుల నుంచి స్పందన లభిస్తోంది. మొదటి రోజు మంచి ఓపెనింగ్స్ సాధించిన ఈ చిత్రం, శనివారం, ఆదివారం రోజుల్లో మరింత మెరుగైన వసూళ్లను రాబట్టింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం మూడు రోజుల్లోనే మా ఇంటి బంగారం సినిమా ఇండియా వైడ్ నెట్ కలెక్షన్లలో రూ.23.10 కోట్ల మార్కును దాటేసింది. ఈ మూడు రోజుల్లో సినిమా సాధించిన మొత్తం ఇండియా గ్రాస్ కలెక్షన్లు రూ.26.69 కోట్లకు చేరాయి.సమంతకు ఉన్న క్రేజ్ కారణంగా ఈ చిత్రానికి తెలుగు రాష్ట్రాల్లోభారీ స్పందన లభించింది. కేవలం తెలుగు వెర్షన్ నుంచే మూడో రోజు రూ.9.50 కోట్ల నెట్ కలెక్షన్లు రావడం విశేషం.కుటుంబ ప్రేక్షకులు, మహిళలు, యువత ఈ చిత్రానికి పెద్ద ఎత్తున థియేటర్లకు రావడంతో అనేక ప్రాంతాల్లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించాయి.ముఖ్యంగా మౌత్ టాక్ సినిమాకు అతిపెద్ద బలంగా మారింది. సినిమా చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను పంచుకోవడం, కుటుంబంతో కలిసి చూడదగిన చిత్రంగా ప్రశంసించడం వల్ల వసూళ్లు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తెలుగు చిత్ర పరిశ్రమలో లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు భారీ ఓపెనింగ్స్ సాధించడం అరుదుగా కనిపిస్తుంది. అయితే 'మా ఇంటి బంగారం' ఆ రికార్డులను తిరగరాస్తూ, సమంత స్టార్‌డమ్‌కు మరోసారి నిదర్శనంగా నిలిచింది. సినిమాలో సమంత నటన, ఎమోషనల్ సన్నివేశాలు, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# అనిల్ రావిపూడి మూవీలో ఛాన్స్ అంటూ ప్రకటనలు

ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలోక్రేజ్ ఉన్న దర్శకుల్లో అనిల్ రావిపూడి ఒకరు. ఆయన మూవీలో నటించేందుకు ఎంతో మంది ఆసక్తి చూపుతారు. దీన్నే అదనుగా తీసుకుని కొంతమంది సరికొత్త మోసానికి తెరలేపారు. ఈ విషయం కాస్తా చిత్ర నిర్మాణ సంస్థ దృష్టికి వెళ్లడంతో అవన్నీ ఫేక్ అంటూ ప్రకటన ఇవ్వాల్సి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కథానాయకులుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ మూవీ రూపొందుతున్నది. కీర్తి సురేశ్, కృతిశెట్టి కథానాయికలు. ఇటీవల పూజా కార్యక్రమాలతో ఈ మూవీ మొదలైంది. అంతేకాదు, 'రాయల సీమ నేపథ్యం' అంటూ ప్రచారాన్ని కూడా అనిల్ రావిపూడి వినూత్నంగా ప్రారంభించారు. ఈ క్రమంలో ఇందులో నటించే అవకాశం ఇప్పిస్తామంటూ కొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటనలు ఇవ్వడం మొదలు పెట్టారు. దీంతో అవన్నీ ఫేక్

అంటూ నిర్మాణ సంస్థ ÷న్ స్ట్రీన్స్ తెలిపింది. మా సినిమా పేరుతో ఒక నకిలీ కాస్టింగ్ కాల్ సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ కాస్టింగ్ కాల్‌కు, మా చిత్ర బృందానికి ఎలాంటి సంబంధం లేదు. దయచేసి అలాంటి మోసపూరిత ప్రకటనలను నమ్మొద్దు. మా సినిమా తరఫున కాస్టింగ్ పేరుతో సంప్రదిస్తున్న వ్యక్తులకు మీ వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పత్రాలు లేదా డబ్బు ఇవ్వవద్దని విజ్ఞప్తి. మా చిత్రానికి సంబంధించిన ఏవైనా అధికారిక కాస్టింగ్ ప్రకటనలు ఉంటే, అవి కేవలం మా అధికారిక, ధ్రువీకరించిన సోషల్ మీడియా ఖాతాల ద్వారానే ప్రకటిస్తాం. జాగ్రత్తగా ఉండండి. మోసగాళ్ల వలలో పడొద్దని హెచ్చరించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## ప్రజల మధ్య ఉండి పనిచేసేవాడే నిజమైన నాయకుడు

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



అక్షరకలం చౌటుప్పల్

నాయకుడనే వాడు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, వారిని గౌరవించినప్పుడే నిజమైన నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలుస్తారని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని ఆయన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎంపికైన చౌటుప్పల్ మండల అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, నూతన అధ్యక్షులను అభినందించారు.?ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రామ, మండల, పట్టణ, నియోజకవర్గ స్థాయిల్లో అందరం ఐక్యంగా పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు వస్తాయి. 2018 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా టీఆర్ఎస్ హవా ఉన్నప్పటికీ, మునుగోడులో మాత్రం కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించారని ఆయన గుర్తుచేశారు. రాజకీయాల్లో ఉండేవారు ఓపికతో పనులు చేసుకుంటూ పోతే భవిష్యత్తులో తప్పకుండా పదవులు వస్తాయి. నాయకుడు వ్యక్తిగతంగా మంచివాడా కాదా, ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడా, పనులు చేస్తున్నాడా లేదా అనేది ప్రజలు నిశితంగా గమనిస్తుంటారు. గెలిచిన తర్వాత ప్రవర్తనలో మార్పు వస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజల తీర్పు వ్యతిరేకంగా ఉంటుందని హెచ్చరించారు.

**-కృతజ్ఞతలు - సత్కారం...**

తమకు అధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు నూతనంగా ఎన్నికైన చౌటుప్పల్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డిలు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చౌటుప్పల్ మండల, మున్సిపల్ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవరకొండలో ఓటరు జాబితా సవరణపై 'ఎస్ఐఆర్ 2026' అవగాహన సదస్సు



అక్షరకలం దేవరకొండ

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దేవరకొండ నియోజకవర్గంలో 'ఎస్ ఐ ఆర్ -2026' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమైంది. బుధవారం స్థానిక డివిజన్ కార్యాలయంలో ఈఆర్ఓ, ఆర్డీఓ శ్రీమతి పి. పద్మ ప్రియ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 8 మండలాల పరిధిలో ఎలాంటి గందరగోళం లేకుండా ఓటరు సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు నెల రోజుల పాటు బీఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓటరు వివరాలు, ఫోటోలతో కూడిన 'ఎన్యూమరేషన్ ఫారాలు' అందజేస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తమ వివరాలతో పాటు తల్లిదండ్రులు లేదా తాత, నాయనమ్మల వివరాలను నింపి బీఎల్ఓలకు తిరిగి ఇవ్వడం తప్పనిసరని, లేనిచో పేరు నమోదు కాదని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో మరణించిన, డబుల్, వలస వెళ్లిన ఓటర్లను తొలగిస్తామన్నారు.

**---ముఖ్యమైన తేదీలు...**

జూలై 31: ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ.
జూలై 31 - ఆగస్టు 30: అభ్యంతరాలు, మార్పులు, నూతన ఓటరు నమోదు క్లెయిమ్‌ల స్వీకరణ. ఆగస్టు 31 - సెప్టెంబరు 28: నోటీసుల జారీ, క్లెయిమ్స్ విచారణ. అక్టోబరు 01: ఓటరు తుది జాబితా ప్రచురణ. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టాటా ఏఐఏ ఆల్ ఇండియా ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న దిలీప్ గౌడ్

అక్షరకలం బీబీనగర్



టాటా ఏఐఏ సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక 'ఆల్ ఇండియా ఎక్సలెన్స్ అవార్డ్స్' లో యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామానికి చెందిన తంతరపల్లి దిలీప్ గౌడ్ (ఫిన్‌షూర్ సొల్యూషన్స్) అవార్డును అందుకున్నారు. గోవాలోని ప్రముఖ తాజ్ హోటల్‌లో జరిగిన ఘనమైన అవార్డు ప్రదానోత్సవంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ?టాటా ఏఐఏ సంస్థలో దిలీప్ గౌడ్ కనబరిచిన అత్యుత్తమ పనితీరు, నిరంతర కృషి, అంకితభావానికి గుర్తింపుగా ఈ జాతీయ స్థాయి అవార్డు లభించింది. పడమటి సోమారం గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చి, యువతకు స్ఫూర్తిగా నిలిచిన దిలీప్ గౌడ్ ను గ్రామ ప్రజలు, బంధువులు, స్నేహితులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పథకాల ఫలితాలు క్షేత్రస్థాయికి చేరాలి

### నల్గొండ జిల్లా సమీక్షలో ప్రత్యేక అధికారి డాక్టర్ గౌరవ్ ఉప్పల్

### ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### 99 రోజుల 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' విజయవంతం

### విద్య, వైద్యం, ఆరోగ్య రంగాల్లో సమస్యల గుర్తింపునకు ప్రాధాన్యత

### వినూత్న ఆలోచనలతో ప్రజలకు గరిష్ట లాభం చేకూర్చాలని అధికారులకు ఆదేశం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం







ప్రభుత్వ ప్రాధామ్య పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారునికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి, ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి సమీక్షించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి , సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారునికి అందుతున్నది లేనిది తెలుసుకోవడంతోపాటు, అలాగే వివిధ పథకాల అమలులో ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలను తెలుసుకునేందుకు 99 రోజులపాటు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ పథకాల ఫలితాలు లబ్ధిదారుల కందాలంటే అన్ని పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, అప్పుడే లబ్ధిదారులకు సరైన విధంగా లబ్ధి చేకూరుతుందన్నారు. విద్య వైద్యం, ఆరోగ్యం తదితర రంగాలలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం, లబ్ధిదారుల నుండి సమస్యలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం, ప్రభుత్వ పథకాల పై ప్రజల కు అవగాహన కల్పించడం వంటివి అధికారులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నల్గొండ జిల్లాలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రమ పద్ధతిలో విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆయన జిల్లా కలెక్టర్ తో పాటు, అధికారులందరినీ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే వరవడిని కొనసాగించాలని, ఎట్టి పరిస్థితులలో లబ్ధిదారున్ని మర్చిపోకూడదని చెప్పారు. అందుబాటులో ఉన్న వనరులతో ప్రజలకు మేలు చేసేందుకు కృషి చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు రొటీన్ పనులపై కాకుండా అదే పనిని ఇతర ప్రాంతాలలో ఎలా చేస్తున్నారో అధ్యయనం చేసుకొని సాధ్యమైనంత ఎక్కువ లాభాన్ని ప్రజలకు చేకూర్చేందుకు కృషి చేయాలని, ఇందుకుగాను వినూత్నంగా ఆలోచన చేయాలని తెలిపారు. ఇందుకు సమర్థవంతమైన షెడ్యూల్ ను ప్రణాళికను రూపొందించుకోవాలని, అప్పుడే ఆశావాద ఫలితాలు వస్తాయని చెప్పారు. పథకాల అమలులో వివిధ శాఖలు సమ్మిళితంతో అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్య , వైద్యం ఆరోగ్యం సంక్షేమ కార్యక్రమాలు అమలులో జిల్లాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాల పట్ల అభినందిస్తూ నిధులు లేకున్నప్పటికీ సమర్థవంతమైన కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. అధికారులు ఆర్థిక విషయాలు పట్ల పూర్తి అప్రమత్తంగా ఉంటూ పథకాలను అమలు చేయాలని ,చిన్న చిన్న మరమ్మతులు వంటి వాటికి జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ద్వారా డిఎంఎఫ్ టి,సి ఎస్ ఆర్ నిధులను వినియోగించుకోవాలని, పాఠశాలలు, హాస్టల్లలో మరమతులతో పాటు, విద్యార్థులు దోమలు బారిన పడకుండా మస్కిటో నెట్లు, డోర్లు, చిన్నచిన్న మరమ్మతులన్నీ చేపట్టాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నల్గొండ జిల్లాలో 99 రోజులపాటు ఆయా అంశాల వారిగా చేపట్టిన కార్యక్రమాలను ప్రత్యేక అధికారికి వివరించారు. అనంతరం ఆయా శాఖలకు సంబంధించి చేపట్టిన కార్యక్రమాలను జిల్లా శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక అధికారికి వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకున్న ప్రత్యేక అధికారి కి జిల్లా కలెక్టర్ తో పాటు, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఇతర అధికారులు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రత్యేక అధికారి తిలకించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ప్రణాళిక శాఖ డైరెక్టర్ షేక్ మీరా, ట్రైన్ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, జిల్లా అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# నల్గొండను 'మోడల్ సిటీ' గా తీర్చిదిద్దుతాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### రూ. 1.20 కోట్లతో ఆర్టీసీ బస్టాండ్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన

### మహిళలు, మెడికల్ విద్యార్థుల కోసం ఉచిత సిటీ బస్సులు ప్రారంభం.

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం





నల్గొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కోటి 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ మరియు ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు.అంతేకాక 2 సిటీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పట్టణంలోని మహిళలు షాపింగ్, ఇతర అవసరాల కోసం రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సిటీ బస్సు సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఆస్పత్రికి చేరుకోవడానికి ఆటోలపై ఆధారపడాల్సి వచ్చేదని, ఇకపై వారు సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని చెప్పారు. సిటీ బస్సు సర్వీసులు చెరువుగట్టు--ఎస్ఎల్‌బీసీ మార్గంతో పాటు ధరవేశి పురం నుంచి దుప్పలపల్లి వరకు నడిచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. నల్గొండకు అదనంగా 30 బస్సులు కేటాయించడం జరిగిందని, 56 మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎస్ఎల్‌బీసీ వద్ద పెట్రోల్ పంపు, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్, రెస్టారెంట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. బస్టాండ్ విస్తరణలో భాగంగా కొత్త కౌంటర్లు, వెయిటింగ్ గార్డెన్, బాత్రూములు, టాయిలెట్లు, ఆధునిక ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పనుల కోసం అదనంగా రూ.5 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణ అభివృద్ధికి రూ.83 కోట్ల రూపాయలతో తాగునీటి శుద్ధి (వాటర్ ఫిల్టర్) వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది మోడల్ సిటీగా రూపొందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కురిసిషా ఖాన్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక ఆర్థిక శాఖ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, కార్పొరేటర్ కవిత, రమేష్, లైజన్ ఆఫీసర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ల దందాపై సమరశంఖం

### --అనుమతులు లేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

అక్షరకలం చౌటుప్పల్



చౌటుప్పల్ మండలంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ, విద్యాహక్కు చట్టం అమలులో నిర్లక్ష్యంపై అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాలు గళమెత్తాయి. మండల కేంద్రంలోని పీబీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చిన యాజమాన్యాలపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్మిషన్, ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, రవాణా ఛార్జీల పేరుతో తల్లిదండ్రులపై పెనుభారం మోపుతున్నారు. అనుమతులు, కనీస మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు లేకుండా నడుస్తున్న పాఠశాలలతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు. అక్రమాలను అరికట్టాల్సిన విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, కొందరు యాజమాన్యాలకు అండగా నిలుస్తున్నారని సమావేశంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. అనుమతులు లేని పాఠశాలలను తక్షణమే గుర్తించి గుర్తింపు రద్దు చేయాలి.ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించి, పారదర్శకత పాటించాలి.విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25శాతం ఉచిత సీట్లను కచ్చితంగా అమలు చేయాలి. మండల విద్యాశాఖ అధికారి పనితీరుపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. ?విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ డిమాండ్లను అమలు చేయకపోతే, తల్లిదండ్రులు, ప్రజా సంఘాలను కలుపుకొని దశలవారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ధరవేశిపురంలో వైభోగం





ఎల్లమ్మ కల్యాణంలో పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి కోమటిరెడ్డి

మేళతాళాల నడుమ రేణుక ఎల్లమ్మ దివ్య కల్యాణం

ధరవేశిపురం ఆలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తామన్న మంత్రి





**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ జిల్లా కనగల్ మండలం ధరవేశిపురం గ్రామంలో బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుధవారం అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా దేవాలయం నుండి కల్యాణ మండపం వరకు మంత్రి మేళతాళాలతో ఊరేగింపు గా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జమదగ్ని మహర్షి వారి దివ్య కల్యాణ మహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని, జిల్లా ,రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని మంత్రి కోరారు. దరవేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఈవో నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

-- నల్గొండ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్



**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి, నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. 'ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ సమీక్షలో భాగంగా బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని, అలాగే మాన్యం చెల్క పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఈ-ఔషధి, టీ-హబ్ డయాగ్నస్టిక్, రేడియాలజీ, ఐసీయూ, సీటీ స్కాన్ తదితర విభాగాలను పరిశీలించారు. వార్డుల్లోని రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం రైల్వే స్టేషన్ సమీపంలోని సెంట్రల్ మెడిసిన్ స్టోర్‌ను సందర్శించి మందుల నిల్వలు, సరఫరా రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాను టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నందున, ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాలు, మందుల కొరతను గుర్తించి సరఫరా చేసేందుకు ఈ తనిఖీలు దోహదపడతాయని తెలిపారు. ఆసుపత్రికి ఎంఆర్ఐ స్కానింగ్ అవసరమని, అలాగే సీటీ స్కాన్ రిపేర్ చేయించాలని వైద్యులు తన దృష్టికి తెచ్చారని, జిల్లా కలెక్టర్ నుండి నివేదిక అందిన వెంటనే వీటిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మాన్యం చెల్క పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి ఓపీ రికార్డులను పరిశీలించారు. ఈ-ఆరోగ్యం, హెచ్ఎంఎస్, ఈ-ఔషధ ద్వారా రోగులకు అందుతున్న సేవలపై పూర్తి నివేదిక సమర్పించాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాహుల్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్వారీ అనుమతులు రద్దు చేయకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం

**- క్వారీ ఏర్పాటుపై రావల్ కోల్ గ్రామస్తుల తిరుగుబాటు**

**- 30 రోజులుగా గ్రామస్తుల రిలే నిరహార దీక్ష**

**మేడ్చల్, అక్షరకలం ప్రతినిధి:**

మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ రావల్కోల్ గ్రామంలో రైతులు నిరాహార దీక్షకు దిగారు. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 111లో క్రషర్ మిషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు నిరాహార దీక్ష చేపడుతున్నారు. గ్రామంలో క్రషర్ మిషన్ ఏర్పాటు చేయడం వల్ల పక్కనే ఉన్న రైతుల పంట పొలాలు పూర్తిగా నాశనం అవుతాయని గ్రామానికి అతి



దగ్గరగా క్వారీ ఉండడం వల్ల శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యంతో పిల్లలు, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రషర్ మిషన్ ను ఏర్పాటు చేయొద్దని పలుమార్లు జిల్లా కలెక్టర్ సహా రాష్ట్ర ప్రభుత్వం మంత్రులను, స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతి పత్రం అందించినా ఇలాంటి ఉపయోగం లేకపోగా, క్రషర్ మిషన్ పనులు మాత్రం ఆగడం లేదని నిరాహార దీక్ష చేపడుతున్న స్థానికులు వాపోయారు. గతంలో అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేసినప్పుడు గ్రామస్తులు క్రషర్ మిషన్ ఏర్పాటుకు అనుగుణంగా గ్రామస్తులు సంతకాలు చేయలేదని, మొదటి నుండే స్థానికులు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ వాళ్ళ పలుకుబడితో అనుమతులు తీసుకుని పనులు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. తమ వ్యవసాయ భూములను లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి క్రషర్ మిషన్ అనుమతులను రద్దు చేయాలని లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారం.

# హాలో చాకలి ఛలో హైదరాబాద్

**అక్షర కలం / భద్రాచలం**

చాకలి ఎస్సీ సాధన సమితి తొమ్మిదోవవార్షికోత్సవమహాసభకరప త్రంభద్రాచలంలక్ష్మీక్లినిక్,నందుమంగళవారం నాడు చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు చాకలి శ్రీలక్ష్మీ,ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.పోరాడితే పోయేదేమీ లేదు.బతుక్కి పట్టిన మైల తప్ప ఎస్సీరిజర్వేషన్.చాకలిజన్మహక్కుఅనేనినాదంతోహైదరాబాద్ లో జూలై ఆరో వ తేదిన చాకలి ఎస్సీ సాధన సమితి తొమ్మిదో వ వార్షికోత్సవ మహాసభనుజయప్రదం చేయాలంటూ హాలో చాకలి ఛలో హైదరాబాద్ మహాసభకు చాకలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలంటూ శ్రీ లక్ష్మీ, పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూచాకలికులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నట్లు ధోభీ అనే పదాన్ని రజక.చాకలి పదాలకు పర్యాయపదంగా గుర్తిస్తూ తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ఏడునుజారీచేసింది.ఇక ఎస్సీహోదానుసాధించటమేతరువాయిఅని ధోభీఅనేపదముసాధించటమె తోలిమెట్టు అని తెలియజేశారు. రోజూ రోజుకు చాకలి కులస్థులపై జరుగుతున్నదాడులు,అఘాయిత ్యాలనుఆమెతీవ్ర ంగాఖండించారు. జూలైఆరోవతారీకునజరుగుమహాస భకుచాకలికులస్తులుఅధికసంఖ్యలో పాల్గొని చాకలి కులస్తుల సత్తా చాటాలని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా బీహార్ మాజీ మంత్రి వర్యులు శ్యామ్ రజక్, తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మదారపు యాదగిరి మరియు న్నట్లుతెలియజేశారు.కరపత్రంఆవిష్కరణకార్యక్రమానికిరాష్ట్రప్రచారకార్యదర్శిరాయల.శ్రీను,రాష్ట్రప్రధ ానకార్యదర్శిముదిగొండ.వెంకటప్పయ్య,భద్రాచలంరజకసంఘంఅధ్యక్షులుగండేపల్లి.హనుమంతం కృష్ణ,వరికూటి.రాము,వి.హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై రఘునాథ పాలెం పోలీసుల ఉక్కుపాదం

**వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ఇసుక మాఫియాపై కఠిన చర్యలు... క్రిమినల్ కేసులు**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి చెందిన సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తరలిస్తూ.... ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తూ.. వ్యవస్థీకృత కార్యకలాపాలను కొనసాగిస్తున్న ఇసుక మాఫియాపై రఘునాథ పాలెం పోలీసులు కఠిన చర్యలు చెప్పటారు.రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం నిర్వహించిన వాహన తనిఖీలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం అంబారుపేట రీచ్ నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, మైనింగ్ పర్మిట్లు, ట్రాన్స్‌పోర్ట్ చలానాలు, ఈ-వే బిల్లులు లేకుండా సుమారు 112 టన్నుల ఇసుకను మూడు లారీల్లో అక్రమంగా తరలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు.ఈ కేసులో నందిగామ, అన్నసాగర్ కు చెందిన పాముల పటి, గోపాల్ కృష్ణ , ఉమ్మినేని గోపి , బండ్ల కృష్ణ, దాసరి రామకృష్ణ, బండ్ల రామకృష్ణ అలాగే లారీ డ్రైవర్, యజమానిపై కఠిన చర్యలు తీసుకునీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇసుక రవాణాకు ఉపయోగించిన మూడు లారీలు ఎస్కార్ట్ వాహనంగా వినియోగించిన కారు, విక్రయాల కోసం ఉపయోగిస్తున్న వాహనాలని స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో నిందితులు ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ ధరకు ఇసుకను కొనుగోలు చేసి, ఖమ్మం, తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయించి అక్రమ లాభాలు పొందుతున్నట్లు అంగీకరించారు.ఈ సందర్భంగా నిందితుల నేర చరిత్రను పరిశీలించగా, పాములపాటి గోపాల్ కృష్ణ పై మొత్తం 12 క్రిమినల్ కేసులు తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల్లో నమోదై ఉండగా, వాటిలో పలు కేసుల్లో శిక్షలు కూడా విధించబడ్డాయి. దాసరి కృష్ణ పై నమోదైన ఈ కేసుతో కలిపి మొత్తం 4 కేసులు ఆంధ్రప్రదేశ్ నమోదైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. గతంలో కూడా అక్రమ ఇసుక రవాణా, దొంగతనం, మోసం వంటి నేరాల్లో వీరు ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు.అలవాటుగా నేరాలకు పాల్పడుతున్న ఇటువంటి వ్యక్తులపై హిస్టరీ షీట్లు ప్రారంభించడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, అవసరమైతే రౌడీ షీట్లు తెరవడం వంటి కఠిన చర్యలు చేపట్టబడతాయి.

**రఘునాథ పాలెం పోలీసుల కఠిన హెచ్చరిక...**

అక్రమ ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, కొనుగోలు లేదా విక్రయాలలో పాల్గొనే వ్యక్తులు, వాహన యజమానులు, డ్రైవర్లు, సహకరించే మధ్యవర్తులు ఎవరైనా సరే చట్టం ముందు తప్పించుకోలేరు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే, పర్యావరణాన్ని దెబ్బతీసే ఇటువంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు.ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, వాహనాలను స్వాధీనం చేసుకోవడం, హిస్టరీ షీట్లు తెరవడం, పునరావృత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం వంటి చర్యలు కచ్చితంగా అమలు చేయబడతాయి.ప్రజలు కూడా అక్రమ ఇసుక రవాణా లేదా వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి చట్ట పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఖమ్మం పోలీసులు విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని ధిక్కరించే వారికి కఠిన శిక్షలు తప్పవు. అక్రమ ఇసుక రవాణా ఏ రూపంలోనైనా సహించబడదు.

# రూ.8 కోట్లతో నిర్మించిన నూతన మోడల్ వెజ్ మార్కెట్ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ కిరణమిత్ర డానియల్.

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:-**

8 కోట్ల తో నిర్మించిన నూతన మోడల్ వెజిటేబుల్ మార్కెట్ ను ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియల్ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేలా రాజులు ప్రారంభించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషితో ఆధునిక వెజ్ మార్కెట్ నిర్మాణం చేశారు. వ్యాపారులు, వినియోగదారులకు అన్ని సౌకర్యాలతో విశాలమైన మార్కెట్ బుధవారం మున్సిపల్ కూరగాయల వ్యాపారులు పాత కూరగాయల దుకాణాలను మూసివేసి తమకు లభించిన షాపులలో కూరగాయల వ్యాపారాలను నేడు బుధవారం గృహప్రవేశం చేసి ప్రారంభించారు. దీంతో 96 గదులలో పక్కా బిల్డింగ్లలో వెజిటబుల్ మార్కెట్ నూతన హంగులను సంతరించుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా విశాలంగా రద్దీకి ఆస్కారం లేకుండా కూరగాయల వ్యాపారం అభివృద్ధిలోకి రావడంతో ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. పైన 96 షాపులు కింద 96 షాపులు ఉండగా కింద నిర్మించిన 96 షాపులు బుక్కు కాగా నేడు నగరం నడిబొడ్డులో ఉన్న పురాతన కూరగాయల షాపులు మొత్తం ఖాళీ చేసి నూతన కూరగాయల మార్కెట్ పక్కా బిల్డింగ్ లోకి మారిపోయింది. ఈ 96 షాపుల వలన మునిసిపాలిటీకి సుమారు రెండు లక్షల ఆదాయము లభించు నున్నట్లు తెలిసింది. ఇక పైన నిర్మించిన 96 గదులలో పనులు పూర్తి కాకపోవడంతో టెండర్ కు ఇవ్వలేదు. ఆ పనులు సైతం పూర్తి అవుతే వాటిని కూడా చిరు వ్యాపారులకు ఇవ్వనున్నట్లు తెలిసింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు కూలీల అడ్డా వద్ద గల పెట్రోల్ బంక్ ఆంధ్ర బ్యాంక్ ఎదురుగా ఉన్న పాత బ్రిటిష్ కాలం నాటి కూరగాయల మార్కెట్ శిథిలావస్థకు చేరుకోవడంతో, ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకొని అదే స్థలంలో అత్యాధునిక హంగులతో 8 ? కోట్లతో నూతన మోడల్ వెజిటబుల్ మార్కెట్ నిర్మించారు.

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సుమారు రూ.8 కోట్ల నిధులు కేటాయింపునకు విశేష కృషి చేయడం వల్ల ఈ ఆధునిక మార్కెట్ నిర్మాణం సాధ్యమైందని స్థానిక ప్రజలు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు నూతనంగా నిర్మించిన మోడల్ వెజ్ మార్కెట్‌ను ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మరియు కూరగాయల మార్కెట్ వ్యాపారుల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మాట్లాడుతూ, ఇల్లందు పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే కోరం కనకయ్య నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.

ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ మార్కెట్ ద్వారా వ్యాపారులకు మెరుగైన వాణిజ్య వాతావరణం, ప్రజలకు పరిశుభ్రమైన కొనుగోలు సదుపాయం లభిస్తుందని పేర్కొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు మాట్లాడుతూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ఇల్లందులో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, ఈ మార్కెట్ ప్రారంభం వ్యాపారులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సందీప్, 20వ వార్డు కౌన్సిలర్ ఎండి జాఫర్, 3వ వార్డు కౌన్సిలర్ అజ్మీర వంశీ నాయక్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, 10వ వార్డు కౌన్సిలర్ మెరుగు కార్తీక్, 5వ వార్డు కౌన్సిలర్ చల్ల భారతి-శ్రీనివాస్,15 వార్డ్ కౌన్సిలర్ సోనీ సుదర్శన్ కోరి,18 వార్డు కౌన్సిలర్ పబోలు స్వాతి కిరణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ డేనియల్, పెండ్యాల హరికృష్ణ, రేఖ రవిశంకర్, చల్లా శ్రీనివాస్, సుదర్శన్ కోరి, కమల్ కుమార్ కోరి, మున్నాభాయ్, హరిహర క్షేత్రం ఆలయ కమిటీ చైర్మన్ గండె సదానందం, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నయీమ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, కూరగాయల మార్కెట్ కమిటీ నాయకులు నారాయణ్ లోద్, నరేష్ లోద్ , ఎస్.కే. గౌస్, ఎస్.కే. జానీ, ఖాదర్, రవి, విక్కీ, అనిత, వాజిద్, నగేష్ గౌడ్, ఎల్లయ్య మరియు మున్సిపల్ ఉద్యోగులు సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, జవాన్ ప్రకాష్, గుడివాడ రాజేష్, నాయన విక్రమ్, ఎలక్ట్రిషన్లు, పంప్ ఆపరేటర్స్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక సత్వర ఓటరు జాబితా సవరణ-2026.

### – మరికల్ మండల తహసిల్దార్ రామకోటి ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,24)**



"ప్రత్యేక సత్వర ఓటరు జాబితా సవరణ–2026 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు మరికల్ మండల తహసిల్దార్ రామకోటి ఆధ్వర్యంలో బుధవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విషయమై వారు మాట్లాడుతూ, జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న ఇంటింటి సర్వేను పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవెల్ అసిస్టెంట్ ,(బిఎల్ఎ) బూత్ లెవల్ ఆఫీసర్(బిఎల్ఓ) , మరియు సూపర్వైజర్స్, ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం, సేకరించడం, ఓటర్ల వివరాలను ధృవీకరించడం, అర్హులైన ప్రతి పౌరుడిని ఓటరు జాబితాలో నమోదు చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. సర్వే కి వచ్చిన బిఎల్వో లకు మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు సహకరించాలని కోరారు. సర్వేను వంద శాతం పూర్తి చేయాలని, 18 ఏళ్లు నిండిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన లేదా డూప్లికేట్‌గా నమోదైన ఓటర్ల వివరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఓటర్ల వివరాల్లో ఉన్న పొరపాట్లను సరిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్‌ను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులో అన్ని కార్యక్రమాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల తాసిల్దార్ రామకోటి సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భాష మార్చుకోకపోతే తాటతీస్తాం

### మాజీ జెడ్పీ వైస్ చైర్పర్సన్ రాగుల సారయ్య

**అక్షర కలం సిద్దిపేట జూన్ 24:**



సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పి వైస్ చైర్ పర్సన్ రాగుల సారయ్య మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేతకాక మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే నాలిక చీరేస్తాం నీకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వచ్చిందంటే హరీష్ రావు బిక్ష అని ఎద్దేవా చేశారు. బిడ్డ దేవులపల్లి యాదగిరి ఖబర్దార్ నీ అహంకారపు మాటలు ఆపుకోకపోతే నిన్ను నియోజకవర్గంలో తిరగనీయమని హెచ్చరిస్తున్నాం. ప్రజలకు నీ పార్టీ ఏం చేసిందో చెప్పుకోను చేతకాక బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, హరీష్ రావును నీ ఇష్టం వచ్చినట్టుగా తిడితే ఊరుకోమన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మైనంపల్లి వస్తాడా ఇంకెవడు వస్తాడో రాని మీ దమ్మెందో చూపెట్టు కానీ హరీష్ రావు ఇష్టం వచ్చినట్టుగా తిడితే ఊరుకోమన్నారు. పదవి వచ్చాక సేవ చేయడం మరిచి, మండలం అభివృద్ధి చేయ చేతకాక హరీష్ రావు పై ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే రాబోయే రోజుల్లో జరిగే పరిమాణాలకు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్పర్సన్ రాగుల సారయ్య తో పాటు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్,బిఆర్ఎస్వి నాయకులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలసభ



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..**

జీవన నైపుణ్యాల కళావేదికలో భాగంగా బాలసభను నిర్వహించి విద్యార్థుల్లో ఉన్నటువంటి కళలను వెలికి తీసే కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటిపల్లిలో నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపన్యాసాలు చిత్రలేఖనం పేరడీ నృత్యాలు వివిధ కృత్యాలతో అలరించడం జరిగింది. నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ వారికి మిఠాయిలు పంచి ప్రభుత్వపాఠశాల లోగల మౌలిక వసతులు ,నాణ్యమైన విద్య డిజిటల్ పాఠాలు , సాంస్కృతిక కార్యక్రమాలు, అపారమైన అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే పాఠాలు చెప్పబడుతున్నాయి సర్కారు బడి యొక్క గొప్పతనాన్ని ప్రధానోపాధ్యాయులు ఎంతగానో కొనియాడారు.అందమైన రాత అందరికీ సాధ్యమే అనే నినాదంతో తెలుగు హిందీ ఇంగ్లీష్ చేతి రాతలకు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సమగ్ర సవరణలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=)–2026 కార్యక్రమం జూన్ 25, 2026 నుంచి జిల్లాలో ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడం, ఓటరు జాబితాలోని తప్పులను సరిదిద్దడం, మార్పులు, చేర్పులు, తొలగింపులను పారదర్శకంగా నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.జూన్ 25 నుంచి జూలై 24, 2026 వరకు జిల్లాలో ఇంటింటి సర్వే (ఎన్యూమరేషన్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (దీూాలు) ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని, ప్రజలు వారికి అవసరమైన సమాచారం అందించి సహకరించాలని కోరారు.

## చలో సెక్రటేరియట్ అరెస్టులకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

**అక్షర కలం సిద్దిపేట జూన్ 24:**




విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పిలుపునిచ్చిన "చలో సెక్రటేరియట్" కార్యక్రమాన్ని అడ్డుకుంటూ ప్రభుత్వం యు స్ ఫ్ ఐ విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడాన్ని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు స్ ఫ్ ఐ సిద్దిపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ అప్రజాస్వామిక అరెస్టులకు నిరసనగా నేడు సిద్దిపేట పట్టణంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థి నాయకులు కళ్లకు నల్ల గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గుడికందుల రవి మాట్లాడుతూ, శాంతియుతంగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే, హక్కులను కాలరాస్తూ అర్ధరాత్రి వేళల్లో, తెల్లవారుజామున నాయకుల ఇళ్లపై పడి అరెస్టులు చేయడం దుర్మార్గుల చర్య అని మండిపడ్డారు. విద్యార్థుల గొంతు నొక్కాలని చూడటం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని విమర్శించారు.

## ఆరు తడి పంటల వైపు మొగ్గు చూపాలి.. ఏఈఓ చైతన్య




**అక్షర కలం సిద్దిపేట**

ఎలినో ప్రభావం వల్ల ఏడాది తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున, రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని ఏఈఓ చైతన్య సూచించారు. మంగళవారం రోజు జరిగిన విత్తనమేళ సమావేశంలో మాట్లాడుతూ ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని రైతులకు సూచించారు. విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తగా వ్యవహరించాలని రైతులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వారిని మాత్రమే సాగు చేసి ప్రభుత్వం అందించే బోనస్ రూ. 500 రూపాయలు పొందాలని తెలిపారు. సన్నవరి రకాలతో పాటు ఆరుతడి పంటల విత్తనాలను కూడా విత్తన మేళ లో ఏర్పాటు చేశారు.చేరియాల వాణి రాధా కృష్ణ ఈ కార్యక్రమంలో ఏఈఓ చైతన్యతో పాటు, గ్రామ సర్పంచ్ ఓజాల్ యాదవ్, రాజగోపాల్ పేట్ సర్పంచ్ రైతులు ఫెర్టిలైజర్స్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.


## ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు సహకరించాలి

### అన్ని రాజకీయ పార్టీల సహకారం అందించాలి

### –జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత

**జగిత్యాల, జూన్ 24 (అక్షర కలం)**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పకడ్బందీగా, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత కోరారు. సర్ కార్యక్రమం అమలులో జగిత్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు. బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సందర్శన చేపట్టి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి నింపిన ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి సేకరిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు.జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు.బీఎల్‌వోలు ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, ఫారం అందని వారు లేదా పొరపాటున జాబితాలో చేరని అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని తెలిపారు. బి ఎల్ వో లు బి ఎల్ ఏ లకు పూర్తిస్థాయిలో సర్ కార్యక్రమం పై శిక్షణ కల్పించారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎలాంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ వాలంటీర్ల సహకారాన్ని కూడా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పుల కోసం ఫారం–8, కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం–6 వినియోగించాలని సూచించారు. సర్ కార్యక్రమంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ లు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 24:**

భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలం పుప్పల్వానిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ సర్వే అవగాహన సదస్సుకు ఎడిఎస్ఎల్ఆర్ శ్రీనివాస్, మండల తహశీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సర్వే చేపట్టి ఆయా బ్లాక్ లకు పన్ను విధించడం జరుగుతుందని తెలిపారు. భూ సర్వే సమర్థవంతంగా చేపట్టడం జరుగుతుందని, ఒకసారి తప్పు జరిగితే సవరించడానికి సమయం పడుతుందని తెలిపారు. పట్టాదారులు తమ భూములకు సంబంధించి హద్దులను సమగ్రంగా చేసుకోవాలని, రికార్డుల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో మోకా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు సరైన పత్రాలతో సర్వేలో పాల్గొనాలని, అర్హులైన వారికి మాత్రమే సర్వే ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో బోగస్ ఉన్న వాటిని రద్దు చేయడం జరుగుతుందని, వివాదాలలో ఉన్న భూములను న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సర్వే సమగ్రంగా జరిగినట్లయితే భవిష్యత్తులో భూమి వివాదాలకు అవకాశం లేకుండా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి విధులలో సమయపాలన పాటించాలని సూచించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని కొన్నంపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను సందర్శించి అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మందమర్రి, జూన్ 24 అక్షర కలం:**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత అని, అందులో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. పట్టణంలోని టోల్ ప్లాజా వద్ద బుధవారం ఆదాని కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమం, రక్తదాన శిబిరం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం మహా దానమని, ఒకరి రక్తదానంతో మరొకరి ప్రాణాలను కాపాడగలరని తెలిపారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ సునీల్ వానిస్, ఎన్హెచ్ఏఐ డిప్యూటీ మేనేజర్ సౌరబ్ రంజన్, రెసిడెంట్ ఇంజనీర్ మహేష్, హార్టికల్చర్ నిపుణులు తిరుపతి, ఆదాని సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955